'వసతుల కల్పనలో అధికారుల నిర్లక్ష్యం'



స్థానికులతో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి, డీసీ తిప్పర్తి యాదయ్య

మన్సూరాబాద్: ప్రజలకు వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆరోపించారు.డివిజన్ పరిధి వివేకానందనగర్‌కాలనీలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్యతో కలిసి గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వివేకానందనగర్‌కాలనీలో గురుకుల హాస్టల్‌లో సుమారు 1400 మంది విద్యార్థినులు ఉన్నారని డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని వెంటనే పరిష్కరించాలన్నారు. కాలనీలోని రోడ్లను సైతం కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారని, అధికారులు సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.కార్పొరేటర్ వెంట విజయభాస్కర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

వికసిత్ భారత్ బీజేపీతోనే సాధ్యం



సభ్యత్వ నమోదులో పాల్గొన్న రాజీవ్‌చంద్రశేఖర్, ఎంపీ ఈటల రాజేందర్

లింగోజిగూడ: భారత్ విశ్వగురువుగా మారాలన్నా.. వికసిత్ భారత్ సాకారం కావాలన్నా బీజేపీతోనే సాధ్యమని మాజీ కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు.నాగోలులో నిర్వహించి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ఎంపీ ఈటల రాజేందర్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అవినీతికి ఆస్కారం లేని పాలన, అభివృద్ధిలో భారత్‌ను ముందుంచేందుకు మరింత బలం కావాలని అందుకే ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. 8800002024 ఈ నంబర్‌కు కాల్ చేస్తే వచ్చే లింక్ ద్వారా సభ్యత్వం నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సామ రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, కార్పొరేటర్లు అరుణ సురేందర్ యాదవ్, మొద్దు లచ్చిరెడ్డి, క్లోం నవజీవన్‌రెడ్డి, బద్ద ప్రేం మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎల్‌బీనగర్‌లో..

దిల్‌సుఖ్‌నగర్: రాహుల్‌గాంధీ విదేశాల్లో భారత జాతీ ఆత్మగౌరవాన్ని కించపరుస్తున్నారని, ఎన్నికల కమిషన్, ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం లేని వ్యక్తి రాహుల్‌గాంధీ అని కేంద్ర మాజీమంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఎంపీలు ఈటల రాజేందర్, కొండ విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎల్‌బీనగర్‌లోని రంగారెడ్డి జిల్లా కోర్టు ముందు న్యాయవాదుల ఆధ్వర్యంలో బీజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీని మరింత బలోపేతం చేయడానికి న్యాయవాదులు, యువత ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు, జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, నాయకులు పిట్ట ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



గుంతలున్నాయ్ జాగ్రత్త !

- వర్షానికి ధ్వంసమైన రహదారులు
- ప్రమాదాల బారిన వాహనదారులు
- మరమ్మతులు చేయాలంటున్న స్థానికులు
- విస్మరిస్తున్న అధికారులు

వనస్థలిపురం: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాల్లోని రోడ్లు ధ్వంసం కావడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని వాహనదారులు వాపోతున్నారు. ప్రధాన రోడ్లతో పాటు, అంతర్గత రోడ్లు సైతం కోతకు గురయ్యాయి. గణేష్ నిమజ్జనాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రధాన రహదారుల్లో కొన్నిచోట్ల ప్యాచ్ వర్క్ పనులు చేపట్టినా, కాలనీలలోని అంతర్గత రోడ్లను అసలు పట్టించుకోకపోవడంతో ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ చౌరస్తాలో...

బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలో బీడీరెడ్డి గార్డెన్ సమీపంలోని తెలంగాణ చౌరస్తాలో రోడ్డుకు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. ఈ చౌరస్తా నుంచి నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. గుంతల రోడ్డుతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. చాలా రోజులుగా ఈ సమస్య ఉందని ఆయా ప్రాంతాల వారు జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

సాయిబాబా దేవాలయం వద్ద...

బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్‌లో సాయిబాబా దేవాలయం వద్ద సైతం రోడ్డంతా అధ్వాన్నంగా తయారైంది. వర్షం ధాటికి రోడ్డు కొట్టుకుపోయి రాళ్లు, కంకర తేలడంతో ఆ దారిన వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతల రోడ్డుపై నుంచి వెళ్లాలంటే వాహనాలు జారి కిందపడిపోతున్నాయని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సాహెబ్‌నగర్ మర్రిచెట్టు కూడలిలో...

సాహెబ్‌నగర్ మర్రిచెట్టు కూడలిలో శివాలయం వద్ద రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వనస్థలిపురం నుంచి సాహెబ్‌నగర్, బీఎన్‌రెడ్డినగర్‌కు వెళ్లడానికి ఇదే ప్రధాన రహదారి. గణేష్ నిమజ్జనానికి కూడా పెద్దసంఖ్యలో గణనాథులు ఈ దారి గుండానే వెళ్లాల్సి ఉంటుంది. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి గోతులమయంగా మారిన రోడ్లపై దృష్టి సారించి మరమ్మతులు చేయాలని వాహనదారులు, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.





అరుణాచలగిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్సులు

చైతన్యపురి: తమిళనాడులోని అరుణాచలగిరి ప్రదక్షిణకు దిల్‌సుఖ్‌నగర్‌లోని హైదరాబాద్–2 డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు మేనేజర్ కృష్ణమూర్తి తెలిపారు. ఈ నెల 16న రాత్రి 7.15 గంటలకు దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్ నుంచి బయలుదేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ మీదుగా అరుణాచలంకు చేరుకుంటుందన్నారు. తిరిగి 19న మధ్యాహ్నం బయలుదేరి హైదరాబాద్ చేరుకుంటుందన్నారు. ఒక్కొక్కరికి టికెట్ దర రూ.3700 ఉంటుందని మరిన్ని వివరాలకు 9959226249, 9346559649 నం. సంప్రదించాలన్నారు.

ఈ-నామ్‌ను అమలు చేయాలి

చాదర్‌ఘాట్: మిర్చి సీజన్ త్వరలో రాబోతున్న నేపథ్యంలో ఈ–నామ్‌ను పక్కాగా అమలు చేయాలని డిప్యూటీ డైరెక్టర్ మార్కెట్‌శాఖ అధికారి ప్రసాదరావు సూచించారు. గురువారం నిర్వహించిన మిర్చి అసోషియేషన్ వర్గం, మార్కెట్ అధికారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ–నామ్‌ను పక్కాగా అమలు చేసి రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా అధికారులు వ్యాపారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ–నామ్ విషయంలో ఎవరు తప్పుదారి పట్టినా రైతులు ఇబ్బందులు పడుతారని, వారిని దృష్టిలో పెట్టుకొని ఈ–నామ్‌ను అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎస్ దామోదర్, గ్రేడ్–1 అధికారి చిలుక నర్సింహారెడ్డి, పుష్ప పాల్గొన్నారు.

కమలానగర్‌లో కార్పొరేటర్ పర్యటన



అధికారులతో మాట్లాడుతున్న నవజీవన్‌రెడ్డి

వనస్థలిపురం: డివిజన్ పరిధిలోని కమలానగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని హయత్‌నగర్ కార్పొరేటర్ క్లోం నవజీవన్‌రెడ్డి అధికారులను కోరారు. గురువారం ఆయన జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కమలానగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో తాగునీరు, డ్రైనేజి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని స్థానికులకు కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు వేణుగోపాల్, వాహిని, జీహెచ్ఎంసీ డీఈ దామోదర్, ఏఈ హేము నాయక్ పాల్గొన్నారు.

ఇంటి తాళాలు పగులకొట్టి చోరీ

చాదర్‌ఘాట్: ఇంటి తాళాలు పగులగొట్టి నగదు, నగలు దోచుకెళ్లిన ఘటన చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. అక్బర్‌బాగ్ డివిజన్ ఆనంద్‌నగర్‌లో నివాసముంటున్న మౌనిక ఉదయం ఉద్యోగానికి వెళ్లి మధ్యాహ్నం భోజన సమయంలో ఇంటికి రాగా తాళాలు పగులగొట్టి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగా రూ.80 వేల నగదు, రెండు తులాల నగలు చోరికి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సమస్యలు పరిష్కరించాలి



వినతి పత్రం అందజేస్తున్న రేషన్ డీలర్లు

మహేశ్వరం: రేషన్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ డీసీ చౌహాన్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతీ రేషన్ డీలర్‌కు గౌరవ వేతనం ఇచ్చి,హెల్త్ కార్డులు అందజేయాలని కోరారు. దిగుమతి చేసే హమాలీ ఖర్చు ప్రభుత్వమే భరించాలన్నారు. ప్రమాదవశాత్తు రేషన్ డీలర్ మరణిస్తే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. దహన సంస్కారాలకు రూ.30వేల తక్షణ సాయం అందజేయాలన్నారు. ఈ డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని కమిషనర్ చౌహాన్ తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి రెడ్డిమల్ల హనుమండ్లు, రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై.భానుచందర్ గౌడ్, జిల్లా కార్యదర్శి సత్తయ్య, ఉపాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యుడు వీరస్వామి, ఎండి రఫీక్, కృష్ణ గౌడ్, సందీప్ పలువురు పాల్గొన్నారు.

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు



వనస్థలిపురం: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరలు.. టమాట రూ. 23, వంకాయ రూ. 45, బెండ రూ. 50, పచ్చిమిర్చి రూ. 18–28, కాకర రూ. 45, బీర రూ. 50, క్యాబేజి రూ. 15, ఫ్రెంచి బీన్స్ రూ. 65, క్యారెట్ రూ. 45, దొండ రూ. 45, చిక్కుడు రూ. 90, గోకర రూ. 45, బీట్‌రూట్ రూ. 28, క్యాప్సికం రూ. 70, ఆలు రూ. 39, దోస రూ. 18, సొర రూ. 17, పొట్ల రూ. 18, ఉల్లిగడ్డ రూ. 54, చామగడ్డ రూ. 40. ఈ ధరలు శుక్రవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై నిరసన



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

మలక్‌పేట: రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ఖండిస్తూ బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆ పార్టీ నాయకులు గురువారం మూసారంబాగ్‌లో నిరసన తెలిపారు. అంబేడ్కర్ చౌరస్తాలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసి ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. భారత్, హిందువులపై అనుచిత వ్యాఖ్యలు సహించేది లేదన్నారు. వెంటనే రాహుల్‌గాంధీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, నర్సింహా, రమేష్‌రెడ్డి, గజానంద్, సురేందర్, భరత్, దినేష్, నవీన్, ప్రదీప్, శ్రీనివాస్, కిరణ్, పాల్గొన్నారు.

ఎల్‌బీనగర్‌లో..

మన్సూరాబాద్: అమెరికాలో పర్యటిస్తున్న లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ దేశ గొప్పతనం, ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు తెలుపాల్సింది పోయి దేశ ప్రతిష్టను దిగజారుస్తూ వ్యాఖ్యలు చేయటం బాధాకరమని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. రాహుల్‌గాంధీ వ్యాఖ్యలను నిరసిస్తూ ఎల్‌బీనగర్‌లో గురువారం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల్లో ప్రధాని నరేంద్రమోదీకి బ్రహ్మరథం పడుతుంటే చూసి ఓర్వలేక దేశాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయటం పద్ధతి కాదన్నారు. వెంటనే రాహుల్‌గాంధీ దేశప్రజలకు క్షమాపణలు చేప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, పవన్‌కుమార్, రంగ నర్సింహాగుప్తా, నాయకులు రవీందర్‌గౌడ్, రామేశ్వర్, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణంరాజు, నాగిరెడ్డి, ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

భర్త మందలించాడని ఇంట్లోంచి వెళ్లిపోయిన గృహిణి

లింగోజిగూడ: తరచు ఫోన్ మాట్లాడుతుందని భార్యను మందలించడంతో ఇంట్లో నుంచి వెళ్లిపోయిన ఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఇంద్రరాల ప్రశాంత్‌గౌడ్ తన భార్య రితిక అలియాజ్ గౌతమితో కలిసి ఓల్డ్ నాగోలులో ఉంటున్నారు. రితిక తరచూ ఫోన్ మాట్లాడుతుండడంతో ఈ నెల 10న ప్రశాంత్ గౌడ్ మందలించాడు. రితిక తల్లిదండ్రులతో కూడా ఈ విషయం చెప్పడంతో ఇంటికి వచ్చిన వారు సర్ది చెప్పి వెళ్లిపోయారు. గురువారం ఉదయం 6 గంటల సమయంలో ప్రశాంత్ ఉద్యోగానికి వెళ్లిపోయాడు. 9.30 గంటల సమయంలో రితిక ప్రశాంత్‌కు ఫోన్‌చేసి పాపను మా నాన్న వద్ద వదిలేశాను నేను ఇంటి నుంచి వెళ్లిపోతున్న తన కోసం వెతకవద్దని పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేస్తే చనిపోతానని ఫోన్ పెట్టేసింది. ఆందోళనకు గురైన ప్రశాంత్ పలు ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా

లింగోజిగూడ: శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదపడుతాయని టీపీసీసీ ప్రచార కమిటీ కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, హయత్‌నగర్ సర్కిల్ డీసీ తిప్పర్తి యాదయ్య అన్నారు.నాగోలు డివిజన్ జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉప్పల్ జోనల్ స్థాయి కబడ్డీ పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరు తమకు నచ్చిన క్రీడలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగోలు కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్, ఎంఈఓ రామారావు, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి, నాయకులు కందికంటి కన్నాగౌడ్, మేకల సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, లింగంగౌడ్, రమేష్, మహేంధర్, జగన్, సహదేవ్ పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన

మీర్‌పేట: నిరుద్యోగ మహిళలకు ఉపాధి కల్పించేందుకు ఫాక్స్‌కాన్ కంపెనీ ఆధ్వర్యంలో గురువారం జాబ్‌మేళా నిర్వహించారు. ఈ జాబ్‌మేళాను మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో ఏర్పాటు చేశారు. మీర్‌పేట జిల్లెలగూడలోని శ్రీరస్తు ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన ఇంటర్వ్యూలకు భారీగా స్పందన లభించింది. మొత్తం 125 మంది హాజరు కాగా 83 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేశారని నిర్వాహకులు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఇఎస్‌ఐ, పీఎఫ్‌తో కూడిన వేతనం, ఉచిత క్యాబ్, భోజన సదుపాయం ఉంటుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

ఎయిడ్స్‌పై అవగాహన తప్పనిసరి

వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పాపారావు

హుడాకాంప్లెక్స్: హెచ్‌ఐవీ ఎయిడ్స్‌పై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పాపారావు పేర్కొన్నారు. రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్‌ఐవీ ఎయిడ్స్ (దిశ), జిల్లా ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సరూర్‌నగర్ వీఎంహోం మైదానంలో రెడ్ రన్–2024 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ ఎయిడ్స్ నివారణలో ప్రజలంతా కీలక పాత్ర పోషించాలన్నారు. ఎయిడ్స్‌పై తెలిసిన విషయాలను ఇతరులకు కూడా తెలియజేయాలని సూచించారు. రెడ్ రన్–2024లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితియ, తృతీయ బహుమతులు, జ్ఞాపికలను, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

మహేదీషరీఫ్: సీజనల్ వ్యాధులపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జల్‌పల్లి మున్సిపాలిటీ కమిషనర్ అల్లూరి వాణి రెడ్డి పేర్కొన్నారు. విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో వాదే ముస్తఫా బస్తీలో బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు డెంగీ, మలేరియా, జ్వర పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వైరల్ ఫీవర్ వ్యాపిస్తున్న దృష్ట్యా ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. జలుబు, దగ్గు ఉంటే వెంటనే ఆస్పత్రిలో చికిత్స తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఇళ్లల్లో దోమలు వృద్ధి చెందకుండా వారానికి ఒకసారి డ్రై డే పాటించాలన్నారు. కొబ్బరి చిప్పలు, పాత టైర్లు ఇళ్లల్లో లేకుండా చూసుకోవాలన్నారు. మున్సిపల్ సిబ్బందిచే ఎప్పటికప్పుడు ఫాగింగ్ నిర్వహిస్తున్నామన్నారు.

భక్తులు బారులు.. గణపయ్యకు పూజలు

వివిధ మండపాల్లో కొలువుదీరిన గణనాథుడికి నిత్య పూజలు కొనసాగుతున్నాయి. ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లోని కాలనీ, బస్తీల్లో ఏర్పాటు చేసిన ఏకదంతుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వివిధ మండపాల వద్ద నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారు.

–ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



సైదాబాద్ విజయ్‌నగర్ కాలనీలో..



డాల్డా గణపయ్య



ఉలన్‌బాల్స్‌తో ..



శ్రీనగర్ కాలనీ రోడ్‌నం-2 కుంట్లూర్‌లో..



హయత్‌నగర్ సీఎస్ఆర్‌కాలనీలో..



మన్సూరాబాద్ కాస్మోపాలిటన్‌కాలనీలో..



కమలానగర్‌లో పూజకు హాజరైన ఏసీపీ కాశిరెడ్డిని సత్కరిస్తున్న కాలనీ సంక్షేమ సంఘం నాయకులు



వినాయకుడికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి



అల్కాపురి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



గౌతంనగర్ కాలనీలో గణపతి పూజలో పాల్గొన్న డీసీపీ ప్రవీణ్ కుమార్



వీవీనగర్ కాలనీలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్లు ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, శ్రీవాణి



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



ధర్మపురి కాలనీలో పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి



నాగోలులో పూజలు చేస్తున్న కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్



వనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌లో పూజలో పాల్గొన్న రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి